సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
సోమవారం, ఏప్రిల్ 08, 2024
డిజిటల్

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ ప్రభ, ( సిరిసిల్ల) : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేతనలు ఆందోళన చెందవద్దన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ ఉన్నారు.

# కొండెక్కిన కోడి

## కోడి మాంసం ధరలకు రెక్కలు అమాంతంగా పెరిగిన చికెన్ ధరలు

- కిలో రూ.220 నుంచి రూ.300లకు పెరిగిన రేటు
- ఎండ వేడిమి కారణంగా తగ్గిన కోళ్ళ ఉత్పత్తి
- దీంతో మార్కెట్ లో ఒక్కసారిగా పెరిగిన చికెన్ డిమాండ్
- రానున్న రోజుల్లో మరింత పెరగనున్న చికెన్ ధరలు



వారాంతంలో కోడి మాంసం ముక్కలు తింటూ కుటుంబ సభ్యులతో సరదాగా గడిపే మాంసప్రియులకు పెరిగిన చికెన్ ధరలు వణుకు పుట్టిస్తున్నాయి. ఆదివారం నాడు చికెన్ ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. వారం రోజుల తేడాలో కిలోకి రూ. 100 మేర ధర పెరిగింది.

గత ఆదివారం నాడు కిలో చికెన్ రూ. 220 నుంచి రూ. 240 వరకు ఉండగా ఈనెల 7వ తేదీ (ఆదివారం)నాడు కిలో రూ. 300 నుంచి 320 వరకు పెరిగి వినియోగదారులకు చుక్కలు చూపించింది. ఈ నేపథ్యంలో సామాన్యులు చికెన్ కొనలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి వారం కిలో చికెన్ కొనేవారు అర్ధకిలోతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండలు బాగా పెరగడమే చికెన్ ధరలు పెరగడానికి కారణమని చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో ఫౌల్ట్రీ ఫామ్ లోని కోళ్ళు మృత్యువాత పడుతున్నాయని ఫౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఎండలతో పాటు దాణరేట్లు పెరిగిపోవడం, కోళ్ళ ఉత్పత్తి తగ్గిపోవడం, సరఫరా తగ్గిపోవడంతో మార్కెట్ లో ఒక్కసారిగా చికెన్ కు డిమాండ్ పెరిగింది. ఎండల తీవ్రత ఇలాగే కొనసాగితే కోళ్ళ ఉత్పత్తి మరింత దిగజారి చికెన్ ధరలు పైపైకి ఎగబాకే అవకాశం ఉన్నట్లు చికెన్ వ్యాపారులు చెబుతున్నారు. ఈనెలలో ఎండల పరిస్థితి ఇలావుంటే, రానున్న మే, జూన్ నెలలో చికెన్ రేట్లు మరింతగా పెరుగుతాయని అంటున్నారు.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్




రిపోర్టర్లు కావలెను
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను
మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342



## కూన శ్రీశైలంగౌడ్‌కి శుభాకాంక్షల వెల్లువ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, అభిమానులు గాజులరామారం లోని క్యాంప్ కార్యాలయంలో కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. కూన శ్రీశైలం గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తికి జువ్వాడి పరామర్శ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** తెలంగాణా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పునుగోటి నవీన్ రావు మాతృ మూర్తి విమల దేవీ గత నెల 25న మరణించగా ఆదివారం కరీంనగర్ లో జరిగిన ద్వాదశ దినకర్మ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఘన నివాళులర్పించారు. కృష్ణారావు వెంట రాజోజు సదానందాచారీ ఉన్నారు.

## ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్‌కు రాజీనామా



**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ మేరకు రాజీనామా పత్రాన్ని మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్నకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి గత పదేళ్లుగా అన్ని కార్యక్రమాల్లో ముందుండి సేవలందించానని, తాను కష్టాల్లో ఉన్న సమయంలో పార్టీ సహకారం చేయలేదన్నారు. దీంతో మానసికంగా చాలా ఇబ్బందులకు గురై పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశానని తెలిపారు.




# ఆర్టీఐపై పారదర్శకత ఉండాలి

### మాజీ కమిషనర్ జి.శంకర్‌నాయక్
### స.హ చట్టంపై అవగాహన సదస్సు



**తెలంగాణ ప్రభ, (హన్మకొండ) :** హనుమకొండ జిల్లాలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పైన అవగాహన సదస్సు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ఆర్టీఐ మాజీ సమాచార కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది.సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబు దారిగా ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయం లోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్య లు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి అంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు నమిండ్ల హరీష్, కుమారస్వామి, వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు సాదబోయిన రాజు, వీరేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మల్లెపాక నాగరాజు, పవన్, ప్రవీణ్, పెండేల కార్తీక్, కిరణ్, బందెల యాదలక్ష్మి, గోపికా రాణి, డాక్టర్ కీర్తి రెడ్డి, రజిత, లయన్స్ క్లబ్ పద్మజ, రాఖి, దేవిక తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణం పోయినా కాంగ్రెస్ పార్టీలో చేరాబోను

### కావాలనే కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారు
### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ప్రాణం పోయిన కాంగ్రెస్ పార్టీలో చేరాబోనని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రుణ మాఫీ చేయాలని రైతుల దీక్షలో పాల్గొన్నారు. ఎకరానికి రూ.25 వేల పంట నష్ట పరిహారం చెల్లించాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ తప్పిదాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలవుతున్న ఒక్క హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. రుణ మాఫీ, రైతు బంధు, అభయహస్తం లాంటివి ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం నీరు వృథాగా విడిచిపెట్టి రైతులకు సాగునీరు అందించలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే కరువు వచ్చిందని బదునాం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## పోపా ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ శిక్షణ

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రాజన్న సిర్సిల్ల జిల్లాలోని పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోసం ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిపుణులైన పద్మశాలి అధ్యాపక బృందంచే 45 రోజుల పాటు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షకు హాజరై లేదా ఉత్తీర్ణులై, పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న పద్మశాలి విద్యార్థులు అర్హులని అన్నారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులను ఏప్రిల్ 14 ఆదివారం నుంచి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దూస రఘుపతి, గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, కనుకుంట్ల పున్నం చందర్, మామిడాల భూపతి లు కోర్స్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వివరాలకు వాసాల హరిప్రసాద్ 9866228784, అన్నల్దస్ అజయ్ 9493111334ని సంప్రదించగలరని సూచించారు. ఈకార్యక్రమంలో వాసాల హరిప్రసాద్, బొల్లి భగవాన్, బూర భాస్కర్, బైరీ రవీందర్, గుండెల్లి రవీందర్, అదేపు వేణు, కొడం రాంప్రసాద్, కనుకుంట్ల మధు, గడ్డం సత్యం లు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక భావన అలవర్చుకోవాలి

## కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** సమాజంలో ఆధ్యాత్మిక భావన అలవడితేనే భావి సమాజం క్రమశిక్షణతో ముందుకు పోతుందని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలో శ్రీసత్యసాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముందస్తు ఉగాది ఉత్సవాల్లో జువ్వాడి నరసింగరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను జువ్వాడి నర్సింగరావు కొనియాడారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ సత్య సాయిబాబా సేవా సమితి సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ సత్యసాయిబాబా సేవా సమితి తరపున నిర్మించబోయే సాయి ఆలయానికి తన వంతుగా వ్యక్తిగత తోడ్పాటు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సత్యసాయిబాబా సేవాసమితి అధ్యక్షులు చిదురాల అశోక్, చిదురాల నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, కర్ణాకర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం సంగలింగం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, చిట్యాల లక్ష్మీనారాయణ, లక్కాకుల సదురు, శంభోజి మధు, తెడ్డు విజయ్, చిట్యాల సందీప్, గొనె సదానంద్, రామ్మోహన్, నీలి శ్రీనివాస్, రఘువీర్ పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్ నిర్వాకులపై బస్తీవాసులు ఆగ్రహం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి భూగర్భ జలాలను ఎండగడుతున్న ప్లాంట్ నిర్వాహకులపై బస్తీవాసులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చంద్రారెడ్డి సమక్షంలో వీరాంజనేయ శివాలయం సమీపంలోని 15, 16 మధ్య రోడ్డు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి బస్తీవాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆ భగవంతురెడ్డి, నరసింహులు, రామకృష్ణారెడ్డి, ఎం అనంతరం, ములు పేర్ని ధర్మారావు, హనుమంత రెడ్డి, చంద్రయ్య, శేఖర్‌రెడ్డి, శరత్‌రెడ్డి జగదీష, కిరణ్, శివ, కన్నారావు, ఆంజనేయులు. బాగిరెడ్డి, పాండు గౌడ్, పెంటయ్యగౌడ్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ యాదగిరి మేస్త్రీ, బాల్‌రెడ్డి, వీరబాబు, గోపాల్ చిట్టిబాబు, మోహన్‌రెడ్డి ప్రతాపరెడ్డి, కనకారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, అరుణ, పద్మ, శోభ, లత, పద్మ, మనమ్మ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

### శ్రీసరస్వతి శిశు మందిర్‌లో వేడక

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వనతడుపుల రవికుమార్ గవర్నమెంట్ టీచర్, మాస్ట్రో కళాశాల యాజమాన్య అధినేత ఆకుల రాజేష్, ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ రవికిరణ్, కమిటీ సభ్యులు, సమితి సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా తొమ్మిదవ తరగతి విద్యార్థులచే స్వాగత నాట్య ప్రదర్శనతో ప్రారంభమై పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ పాఠశాల అనుభవాన్ని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల వరకు ఎలాంటి నియమ నిబంధనలు చేపట్టి వారిని పరీక్షలలో విజయం సాధించే విధంగా వారికి మెలకువలు నేర్పి మంచి ఉత్తీర్ణత సాధించే సాధించేలా కృషి చేశామన్నారు. ప్రబంధకారిణి జాయింట్ సెక్రటరీ ఎలిమెల్ల మనోజ్, ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవి కిరణ్, వనతడుపుల రవికుమార్, ఆకుల రాజేష్, పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి ప్రబంధకారిణి ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, సభ్యులు అందే శివప్రసాద్, కొత్త సందీప్, కొండబత్తిని అమర్నాథ్, సమితి సభ్యులు వడ్లకొండ రాజా గంగాధర్, చెట్టుపల్లి శంకర్, ముదిగొండ రాజేశం పాల్గొన్నారు.





## మన ప్రాంతాన్ని మరో బెంగళూరు కాకుండా కాపాడుకుందాం

### చెరువుల సంరక్షణ సమితి నాయకులు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** బెంగళూరు పట్టణంలో చెరువులను, కుంటలను కబ్జా పూడ్చి అక్రమంగా నిర్మాణాలను చెయ్యడం వల్ల నేడు నీటి కొరతతో బాధపడుతున్న విషయం మన అందరికి తెలిసిందే నని, అలాంటి పరిస్థితులు మన దగ్గర ఏర్పడకుండా జాగ్రత వహిస్తేనే రాబోవు తరాలకు నీటి సమస్య లేకుండా చేయవచ్చని కావున కుత్బుల్లాపూర్, హైదరాబాద్ లో విస్తరించి ఉన్న చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెలియచేస్తూ మన హైదరాబాద్ ను మరో బెంగళూరు చేయవద్దని నేడు స్థానికులతో కలిసి కుత్బుల్లాపూర్,జగతగిరిగుట్ట లో ఉన్న పరికి చెరువు వద్ద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్, సామాజిక యువ నాయకులు సాయి పంతుల మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, కూకట్పల్లి మండలంలో సుమారు 112 ఎకరాల్లో పరికి చెరువు విస్తరించి ఉండేదని కానీ నేడు చెరువును స్థానిక నాయకులు కోర్ట్ ఆర్డర్ పేరిట చెరువులను కబ్జా చేసి ఆమాయకులకు లక్షల్లో అమ్ముకుంటు మోసం చేస్తున్నారని ,గతంలో ఇక్కడ అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేస్తే మళ్ళీ నేడు అక్కడే నిర్మాణాలను చేసారని,అదే కాకుండా అన్ని వైపులా నుండి చెరువును డ్చుకుంటు వస్తున్నారని, అధికారులు ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే ఉన్న చెరువు మొత్తం అదృశ్యం అయ్యి చరిత్రలో చూడాల్సి వస్తుందని కావున అధికారులు కండ్లు తెరిచి చూసి చెరువులను కాపాడాలని కోరారు. ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకపోతే రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని కాపాడుకుంటామని, అవసరమైతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్,సుప్రీం కోర్టు వరకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరినాథ్, శ్రీనివాస్, సదానంద్, సహదేవరెడ్డి, వెంకటేష్, ఇమామ్, విక్రమ్, శివ, ఇమామ్ పాల్గొన్నారు.






## శ్రీక్రోధి నామ సంవత్సర పంచాంగాలు ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాంగాలు ప్రతి ఒక్కరికి శుభాశుభ కార్యక్రమాలకు ప్రధానమన్నారు. అనంతరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలనే పంచ అంగాలతో కూడినదే పంచాంగమని, సనాతన ధర్మం గొప్పతనం తెలియజేయడానికి పంచాంగాలే ప్రధాన ఆధారమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి వేదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకటవీర సుబ్రహ్మణ్య స్వామి, ఉపాధ్యక్షులు శ్రీరామశర్మ చక్రధారి, సంయుక్త కార్యదర్శులు పురోహితుల హరి రాఘవేంద్ర శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, ప్రచార కార్యదర్శి జనమంచి శశి కుమార్ శర్మ, శివ భాస్కర్, అచ్యుతుని ఫణీంద్ర, వెంకటరమణాచార్యులు, సురేష్ పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కొంపల్లి మున్సిపాలిటీలో బీమా ఫ్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ జోహార్ లాల్‌నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్గిరి నియోజకవర్గం మల్కాజ్గిరి పార్లమెంటు గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యమని ఆమె అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ స్థానాలను గెలిపించుకోలన్నారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణయాత్ర విజయవంతం చేయండి

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 2తేదీ నుంచి 8తేదీ వరకు నిర్వహించనున్న రాజ్యాంగ రక్షణ యాత్రలో మాలమహానాడు నాయకుల పాల్గొని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు అధ్యక్షులు రొడ్డ రామచంద్రం విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలను మాల మహానాడు సంఘాల ప్రతినిధులతో కలిసి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆవిష్కరించారు.